క్లుప్తంగా

సీఎంను కలిసిన రాంరెడ్డి



శుభాకాంక్షలు తెలుపుతున్న గోపాల్‌రెడ్డి, చరణ్‌రెడ్డి

కామేపల్లి: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం తెలంగాణ సెక్రటరీ భవనంలో రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసిన గోపాల్‌రెడ్డిని సీఎం అభినందించారు.

మార్కెట్ పాలకవర్గం రద్దు చేయాలి

నేలకొండపల్లి: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని వెంటనే రద్దు చేయాలని నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మైశా శంకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కానీ నేటి మార్కెట్ పాలకవర్గానికి అవేమీ పట్టటం లేదన్నారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ రద్దు చేయాలని కోరుతూ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కోరనున్నట్లు తెలిపారు.

పెండింగ్ చలాన్లను చెల్లించాలి

కామేపల్లి: వాహనాలపై పెండింగ్ ఉన్న చలాన్లను బుధవారం లోపు చెల్లించాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ చలాన్లను ప్రభుత్వం రాయితీపై చెల్లించేందుకు అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శత తారక ఆర్గనైజేషన్ అధ్యక్షుడిగా కృష్ణ యాదవ్

నేలకొండపల్లి: శత తారక ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని బైరవునిపల్లికి చెందిన ఆర్.వీ.కృష్ణ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించేందుకు కార్యాచరణను రూపొందించామన్నారు. రాష్ట్ర కమిటీతో పాటు, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కమిటీలు త్వరలోనే వేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వాసిరెడ్డి గోపినాథ్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఖమ్మం లీగల్: ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం వాసన్ ఐ కేర్ హాస్పిటల్ యాజమాన్యం జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ హాల్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షలను సోమవారం నిర్వహించారు. బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ ప్రారంభించగా వైద్యులు సాయిక్రిష్ణ, రాజేష్, గోపాల్, వెంకటేష్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎం.జె.ప్రవీణ్ కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సలార్
వినోద	హాయ్‌నాన్న
సాయిరాం	డెవిల్
ఆదిత్య	యానిమల్
శ్రీనివాస	బబుల్‌గమ్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	26	బచ్చలికూర	3
వంకాయ	30		20
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	48		20
కాకర	70	చుక్కకూర	3
బీర	50		20
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	46		10
నాటు చిక్కుడు	120	గోంగూర	3
గోరుచిక్కుడు	56		10
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	36		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	56		30
క్యారెట్	56	పుదీన	1
బీన్స్	66		20

-ఖమ్మం వ్యవసాయం

ఎక్కడి చెత్త అక్కడే..

ఇంటింట చెత్త సేకరణలో సిబ్బంది అలసత్వం
- రోడ్ల వెంటే వేస్తున్న వ్యాపార, గృహ సముదాయ వాసులు
- అపరిశుభ్రంగా మారుతున్న కూడళ్లు



ద్వారకానగర్‌లో..



ఓల్డ్ క్లబ్ రోడ్డులో రోడ్డు వెంట పోసిన వ్యర్థాలు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణ చేపట్టిన తర్వాత నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపడింది. నగరంలోని ప్రతీ డివిజన్‌కు ఒక చెత్త సేకరణ వాహనం కేటాయించి, కార్మికులను ఏర్పాటు చేయడంతో ఇంటింటి చెత్త సేకరణ ప్రారంభమైంది. దీంతో నగంలోని రోడ్లు, కూడళ్లు పరిశుభ్రంగా మారాయి. కానీ కొన్ని రోజులుగా నగరంలో చెత్త సేకరణలో చూపిస్తున్న అలసత్వంతో తిరిగి రోడ్ల వెంట, కూడళ్లల్లో వ్యర్థాల కుప్పలు కనిపిస్తున్నాయి. రోజు విడిచి రోజు చెత్త సేకరణ చేపట్టాల్సి ఉన్నప్పటికీ స్వచ్ఛ ఆటోలు రెండు మూడు రోజులకొకసారి చెత్త సేకరణ చేపడుతుండడంతో వ్యర్థాలను వీధుల్లోని రోడ్ల వెంట, కూడళ్లల్లో పోస్తున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గతంలో రోడ్ల వెంట, కూడళ్లల్లో కింద పోసిన చెత్తను వాహనాల్లోకి ఎత్తినట్లు మళ్లీ అదే పద్ధతిని కార్మికులు కొనసాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

పట్టించుకోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు..

రోడ్డు వెంట, కూడళ్లల్లో వ్యర్థాలను వేయకుండా నేరుగా చెత్త సేకరణ వాహనాలకే చెత్తను ఇచ్చేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. 60 డివిజన్లలో గృహాలకు ప్రత్యేకంగా తడి, పొడి చెత్త వేసేందుకు డబ్బాలు ఇచ్చి, రోజు విడిచి రోజు చెత్త సేకరణ వాహనాలకు డబ్బాల్లో వేసిన చెత్తను ఇవ్వాలని సూచించారు. కేఎంసీ ట్రాక్టర్లతో పాటు స్వచ్ఛ ఆటోలను చెత్త సేకరణకు వినియోగిస్తున్నారు. గృహాలు, వ్యాపార సముదాయాల నుండి చెత్త సేకరణ నిత్యం జరిగేలా క్షేత్ర స్థాయిలో జవాన్‌లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షిస్తూ ఉండాలి. వీరు తూతూ మంత్రంగా డివిజన్లలో పర్యటిస్తూ, చెత్త సేకరణపై దృష్టి సారించడం లేదు. దీంతో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదని నగర ప్రజలు వాపోతున్నారు.

రోడ్లపైనే వ్యర్థాలు..

ఇంటింటికి చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో కొన్ని రోజులుగా రోడ్ల వెంట వ్యర్థాలు కనిపిస్తున్నాయి. స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరించేవారు పలు డివిజన్లలో రెండు మూడు రోజులకు ఒకసారి కూడా చెత్తను సేకరించకపోవడంతో గృహాల్లో పెరుగుతున్న వ్యర్థాలను ఇంటిలో ఉంచుకోలేక రోడ్ల వెంట, కూడళ్లల్లో తీసుకొచ్చి పోస్తున్నారు. కొంత మంది పాలిథిన్ కవర్లలో వ్యర్థాలను నింపి ఖాళీ స్థలాల్లో పడేసి వెళ్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తోంది. ఇక కొంత మంది కార్మికులు డివిజన్‌లోకి వచ్చి కూడా చెత్తను సేకరించకుండానే వెళ్లిపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కేఎంసీ అధికారులు చెత్తను రోడ్లపై వేయవద్దంటూ బోర్డులు పెట్టినా అక్కడే చెత్తను వేస్తూ నగర వాసులు తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోజు విడిచి రోజు చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

చెత్త సేకరించాలి..



ఇంటింటికి చెత్త సేకరణ చేయడం వలన వీధుల్లో వ్యర్థాలు కనిపించడం లేదు. కొంత కాలంగా రోజు విడిచి రోజు చెత్త సేకరణ చేయడం లేదు. రెండు మూడు రోజులు వ్యర్థాలను ఇంటిలో పెట్టుకుంటే దుర్వాసన వస్తుంది. క్రమం తప్పకుండా రోజు విడిచి రోజు చెత్త సేకరణ చేస్తే బాగుంటుంది.

– వీణా, గృహిణి, ఖమ్మం

అపరిశుభ్రంగా రోడ్లు ..



చెత్త సేకరణ సక్రమంగా చేయకపోవడంతో ఇంటిలోని వ్యర్థాలను రోడ్ల వెంట పోస్తున్నారు. కొన్ని రోజులుగా రోడ్ల వెంట, కూడళ్లల్లో వ్యర్థాలు కనిపిస్తున్నాయి. రోడ్లు అపరిశుభ్రంగా మారుతున్నాయి. అధికారులు మరోసారి ఇంటింటి చెత్త సేకరణపై దృష్టి సారించి సక్రమంగా జరిగేలా చూడాలి.

– వెంకటేష్, నగర వాసి

డీలర్లు నిబంధనలు పాటించాలి



తనిఖీ చేస్తున్న ఏడీఏ విజయచంద్ర

కూసుమంచి: ఇక నుండి ప్రత్యేక యాప్ ద్వారా ప్రతీ వారం ఏడీఏ 10 దుకాణాలను, ఏఓ 10 దుకాణాలను తనిఖీ చేయటం జరుగుతుందని, డీలర్లు నిబంధనలు పాటించాలని కూసుమంచి ఏడీఏ విజయచంద్ర సూచించారు. మండలంలోని జీళ్లచెరువు, నర్సింహులగూడెం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను సోమవారం తనిఖీ చేశారు. వ్యవసాయశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ ఇన్వంటరీ వెరిఫికేషన్ సిస్టం అనే యాప్‌తో ఏడీఏ ఎరువుల దుకాణాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎరువుల డీలర్లు అందరూ పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయాలు చేపట్టాలన్నారు. స్టాక్ వచ్చిన వెంటనే డీఓ నంబర్‌ను ఎంటర్ చేసి స్టాక్‌బుక్‌లో రాయాలన్నారు. స్టాక్‌ను సులభంగా లెక్కించేందుకు డీలర్లు ఎరువుల బస్తాలను క్రమ పద్ధతిలో నెట్ వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ వాణి తదితరులు పాల్గొన్నారు.

రేపు క్యాంపు కార్యాలయానికి పొంగులేటి



స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

కూసుమంచి: కూసుమంచిలోని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ అధికారిక క్యాంపు కార్యాలయం ఇటీవల ప్రారంభం కాగా బుధవారం ఆయన తొలిసారిగా క్యాంపు కార్యాలయానికి రానున్నారు. సోమవారం క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి కార్యాలయంలో జరుగుతున్న మరమ్మతులను పరిశీలించారు. ఈ మేరకు పొంగులేటికి భారీగా స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు సన్నద్ధం అవుతున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చే వారికి భోజన ఏర్పాట్లు కూడా చేపడుతున్నారు. కూసుమంచి సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్సై రమేష్‌కుమార్ పార్కింగ్ తదితర స్థలాలను పరిశీలించారు.

పొంగులేటిని కలిసిన సమాచార టెక్నీషియన్లు

వివిధ జిల్లాల్లో సమాచార శాఖలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న టెక్నీషియన్లు సోమవారం హైద్రాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి తమ సమస్యలను విన్నవించారు. కాగా వీరి సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి తగు హామీ ఇచ్చినట్లు బాధ్యులు తెలిపారు.

ఆటోడ్రైవర్లకు అండగా ఉంటాం..



యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంవన్‌టౌన్: ఆటోడ్రైవర్లు అధైర్యపడొద్దని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఐటీ హబ్, ఎన్టీఆర్ సర్కిల్, బల్లేపల్లి అడ్డాలకు చెందిన సుమారు 200 మంది ఆటోడ్రైవర్లు ఐఎన్‌టీయూసీ ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విప్లవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ఆటోడ్రైవర్ల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పార్టీ మేనిఫెస్టోలో ప్రతి డ్రైవర్‌కు సంవత్సరానికి రూ. 12వేలతో పాటు సంక్షేమ బోర్డుకు హామీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, ఉపాధ్యక్షుడు బొల్లిని నాగరాజు, సైదులు, ప్రసాద్, పాషా, వీరేందర్‌రెడ్డి, బాలకృష్ణ, శంకర్, వీరబాబు, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న యర్రా శ్రీకాంత్

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులైన వారందరికీ రాజకీయ పక్షపాతం లేకుండా అమలు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీపీఎం వైరా నియోజకవర్గ కమిటీ సమావేశం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... హక్కు పత్రాలు పొందని పోడు రైతులందరికీ హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, రాంబాబు, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరావు, సుధాకర్, మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, ఏర్పుల రాములు పాల్గొన్నారు.

అందుబాటులోకి మరుగుదొడ్లు



సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మం వైద్యవిభాగం: ప్రకాశ్ నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో నిర్మించిన టాయిలెట్స్ ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చాయి. పార్క్ అందుబాటులోకి తెచ్చినా టాయిలెట్స్ మాత్రం ప్రారంభించకపోవటంతో గత గురువారం 'పేరుకే టాయిలెట్లు' అనే కథనానికి స్పందించిన అధికారులు వెంటనే వాటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. సిబ్బంది వాటిని ఓపెన్ చేయటంతో పార్కుకి వచ్చే ప్రజలు వాటిని వినియోగించుకుంటున్నారు.

ఆకట్టుకున్న హాస్యవల్లరి



మహాసభల్లో హాస్యవల్లరి కార్యక్రమం

ఖమ్మంగాంధీచౌక్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో మూడు రోజులుగా సాగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో ఖమ్మం కళాకారులు హాస్యవల్లరి కార్యక్రమాన్ని ప్రదర్శించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన ఈ సభల్లో ఖమ్మం జిల్లాకు చెందిన కళాకారులు హస్యవల్లరి కార్యక్రమాలను ప్రదర్శించి నవ్వులను పండించారు. కొత్తపల్లి శేషు, ఈశ్వర్ బహదూర్, రమేష్, గోవిందు, కొత్తపల్లి కృష్ణారావులు ప్రదర్శించిన ఆవు, కోపం, స్కూల్ వాతావరణం తదితర అంశాలపై చేసిన హాస్యం స్కిట్లు పండించాయి. కళాకారులకు ఈ సందర్భంగా శాలువాలు కప్పి సత్కరించారు.

రక్తదానం



సర్టిఫికెట్లు అందజేస్తున్న విజయమ్మ

ఖమ్మంరూరల్: మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కందాల యూత్ ఆధ్వర్యంలో మండలంలోని సాయిగణేనగర్‌లో సోమవారం రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని కందాల విజయమ్మ ప్రారంభించి మాట్లాడుతూ.. తలసేమియా బాధితుల కోసం యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ఆమె సర్టిఫికెట్‌లు అందించారు. బెల్లం వేణు, వేముల వీరయ్య, మట్టా వెంకటేశ్వరరావు, గూడా సంజీవ రెడ్డి, జర్పుల లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండలంలోని ఆయా గ్రామాలలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. సోమవారం కబ్జాకి గురవుతున్న భూములను కాపాడాలని కోరుతూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మండలకేంద్రం క్రాస్‌రోడ్డు, గోల్‌తండా జిన్నింగ్ మిల్లు సమీపంలో ఉన్న ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములు, చెరువులను ఆక్రమిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కొలిచలం స్వామి, దాసరి మహేందర్, సురేష్, వెంకటేష్, లక్ష్మీనారాయణ, రామారావు, వీరేశలింగం, రాము, వెంకన్న, ముత్తయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓను కలిసిన నాయకులు



డీఎంహెచ్‌ఓకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: డీఎంహెచ్‌ఓ మాలతిని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ఇన్‌చార్జ్ జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి రామారావు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌లు మాట్లాడుతూ.. తమ సంఘం సభ్యుడైన ఎస్.వెంకటప్రసాద్‌ను డ్రైవర్ నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించాలన్నారు. సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎస్‌కె.సోందు, నాగరాజు, గంగన్న, గడ్డం రాములు, ఎస్‌వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' ఫీల్డ్ అసిసెంట్లు కమిటీ ఎన్నిక

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బరిగల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా భూక్యా బాలాజీ, ఉపాధ్యక్షుడిగా పేరపోగు ఉపేందర్, కోశాధికారిగా చెరుకూరి రాధికలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు రావాల్సిన సదుపాయాల కోసం సమష్టిగా పోరాటం చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

కానిస్టేబుళ్ల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో కానిస్టేబుళ్లు

ఖమ్మంక్రైం: నగరంలోని ప్రకాష్‌నగర్ మామిడి తోటలో 1984 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆత్మీయ సమ్మేళనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... 1984 అక్టోబర్ 1న పోలీస్ శాఖలో ఖమ్మంలో బాధ్యతలు తీసుకున్నామని 40 ఏళ్లు గడిచిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ బ్యాచ్‌లో పలువురు వివిధ హోదాల్లో పనిచేస్తుండగా కొందరు ఉద్యోగ విరమణ చేసినట్లు చెప్పారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న సత్యనారాయణ

ఖమ్మం మామిళ్లగూడెం: సఖి జాతీయ మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పలు పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు సోమవారం గట్టయ్య సెంటర్‌లోని సంఘ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కో ఆర్డినేటర్ నాగమణి, సంధ్య, కె.నాగమణి, శ్రావణి, శ్రీలత, గౌరి, సునిత, ప్రీతి, విజయలక్ష్మి , కోటేశ్వరి, తహరాబేగం, సఫియా, ఉమా, మాధవి, సుందరి, స్వరూప, ఉమా, శిరీష, సింధు, సుధారాణి, పద్మావతి, ఉష, ఉదయశ్రీ, సోని, ఝాన్సీరాణి, జ్యోతి, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు

ఖమ్మం మామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా నిరుపేద ప్రజలకు సంచార ఉచిత వైద్యసేవలు అందజేస్తున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, వైస్ చైర్మన్ ఆర్. రవీందర్‌రావు అన్నారు. సోమవారం ఖమ్మంలోని చర్చికాంపౌండ్‌లో ఉచిత వైద్య సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖమ్మంతో పాటు కూసుమంచి మండలంలోని చేగొమ్మలో వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యనిర్వాహణ అధికారి గుడిమళ్ల సూర్యప్రకాశరావు, రాష్ట్ర పరిశీలకులు సాదినేని జనార్దన్ రావు, సభ్యులు గంటా ఉప్పలయ్య , సాయికుమార్, ఎండి.గౌస్, ఏఎన్‌ఎం శ్రీలత, సావిత్రి, ధనలక్ష్మి, ఆశలు ఎల్‌వీపీ.ప్రభావతి, లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అక్షింతలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 5వ డివిజన్ బాలాజీనగర్‌లో అయోధ్య రాములవారి అంక్షింతలను రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సోమవారం పంపిణీ చేశారు. రామాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పంతంగి వెంకటేశ్వర్లు, కోలేటి రాధాక్రిష్ణ, ఏలూరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి సుబ్బారావు తదితరుల ఆధ్వర్యంలో భక్తులు అంక్షింతలను పంపిణీచేశారు. ముందుగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



అక్షింతలతో రామాలయ కమిటీ

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రారంభం



ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీఓ

రఘునాథపాలెం: మండలంలోని 40 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక సభలు ద్వారా సేకరించిన ప్రజాపాలన ఆరుగ్యారంటీల దరఖాస్తుల దాన్‌లైన్ ప్రక్రియను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించినట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. మండలంలో మొత్తం 21,800 దరఖాస్తులు రాగా 8 వేల పైగా ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డిల పర్యవేక్షణలో ఈప్రక్రియ వేగంగా సాగిస్తున్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఖమ్మం సహకారనగర్: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టీజీసీటీఏ నాయకులు

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్ అసోసియేషన్(టీజీసీటీఏ) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఎస్‌ఆర్‌అండ్ బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జర్పుల రమేష్, జిల్లా అధ్యక్షులు రవిశంకర్, కార్యదర్శి నారాయణస్వామి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వరరెడ్డి, సంఘం బాధ్యులు లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం గెజిటెడ్ లెక్చరర్స్ సంఘం 475 నూతన క్యాలెండర్‌ని కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ ఆవిష్కరించారు. టీజీజిఎల్‌ఏ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వినోద్‌బాబు, సెక్రటరీ నివాసరావు, రేవతిలక్ష్మి, శ్రీనివాస్, అక్బర్‌పాషా, రాణి, గోపాలకృష్ణ, లాలయ్య, రషీద్, రాజేశ్వరి, కౌసర్ సుల్తానా, వెంకటరత్నం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కామేపల్లిలో..